VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 229] విజయవాడ 30—11—1967 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనురేటు నవంబరు ఆఖరు వరకు మాత్రమే

	మామూలు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికు.	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-0
3 నెలలకు	రు. 11-00	...	రు. 12-00

అరబ్ శిఖరాగ్రసభకు 9 దేశాల సమ్మతి

కైరో, నవంబరు 29

ఇజ్రాయిల్‌పట్ల అరబ్ రాజ్యాల వైఖరులను సమన్వయ పర్చుకునేందుకు వీలుగా అరబ్ దేశాల శిఖరాగ్రసభ జరగాలనే ప్రతిపాదనకు యిప్పటికి 9 అరబ్ దేశాలు అంగీకరించాయి. సిరియా ఒక్కటే యిప్పటికి వ్యతిరేకతను తెలిపింది.

శిఖండి ఘోష్‌ప్రభుత్వం గుర్తింపుకు స్పీకర్ తిరస్కృతి

బెంగాల్ ఐక్యసంఘటన మంత్రివర్గం రద్దు రాజ్యాంగవిరుద్ధమని రూలింగ్

శాసనసభ ప్రారంభం అయిన పావుగంటలో సమావేశం నిరవధికంగా వాయిదా

కలకత్తా, నవంబరు 29

కాంగ్రెస్ వ్యతిరేక పెల్లుబలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయి, తర్వాత ఐక్య సంఘటనకు వెన్నుపోటు పొడిచి కేంద్ర కాంగ్రెస్ నాయకుల మద్దతుతో దొడ్డిదారిన గద్దె కెక్కిన శ్రీ పి. సి. ఘోష్ ప్రభుత్వాన్ని, తాను గుర్తించటంలేదని, బెంగాల్ శాసనసభ స్పీకర్ శ్రీ బి. కె. బెనర్జీ ఈరోజు రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రారంభంకాగానే ప్రకటించారు. గవర్నరు చర్య రాజ్యాంగ విరుద్ధమని రూలింగ్ ఇచ్చారు. ఏమ్మెల్యే శాసనసభ నిరవధికంగా వాయిదాపడ్డది.

స్పీకర్ ఈ ప్రకటన చేసి వేదిక దిగి వెళ్తుండగా ఒక కొయ్యముక్క వచ్చి ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ వెన్నుకి తగిలింది.

వెన్నుతిన్న శ్రీ ఘోష్ నడుటిమీద చెయ్యివేసుకొని రక్తం కారుతున్నదో లేదో అని చూచుకున్నారు. ఈలోగా కాంగ్రెస్ శాసనసభ్యులు ఆయన చుట్టూ మూగారు. ఐక్య సంఘటన సభ్యులు కూడా ముఖ్యమంత్రిని జాగ్రత్తగా వెళ్ళండని వెళ్ళారు. దానితో ఇరు పక్షాలకు మధ్య తోపులాట ప్రారంభం అయ్యింది.

11 గంటలకు ముందే సభ్యుల అగమనం

ఉదయం 11 గంటలకు కొందరిమంత్రులు మాత్రమే శాసన సభలోని వివిధ వారీల సభ్యులు పలు తరగతులలోకి రావటం కనిపిస్తుంది.

10 గంటలకు శాసనసభ తరగతులు ప్రారంభమే. 130 మంది కాంగ్రెసు శాసన సభ్యులెళ్ళి అధికార పక్షసభ్యులు కూర్చునే స్థానాలలో కూర్చున్నారు. ఐక్యసంఘటన సభ్యులు కూర్చున్నారు.

10 గంటలకే ఐక్యసంఘటన సభ్యులు శాసనసభ ప్రాంగణంలోకి వచ్చారు. 11 గంటలు వరకు లోపలకు పోలేదు.

శాసనసభ చుట్టూ పోలీస్ బందోబస్తు పెద్ద ఎత్తున జరిగింది. శాసనసభకు వచ్చే ప్రతివారి పై గిట్టనివారు ఏమైనా దాడులు జరిగాయి.

ఈ రోజు ఉదయం శాసన సభ సమావేశంలో జరిగిన ఐక్యసంఘటన శాసనసభ్య పక్ష సమావేశం. ఈ రోజు ప్రభుత్వ తమ పక్షం అవలంబించవలసిన ఎత్తుగడ గురించి చర్చించి కొన్ని నిర్ణయాలు చేసింది.

ఐక్యసంఘటనసభ్యులంతా సమావేశానికి హాజరయినారని మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు విలేకరులతో సమావేశం అనంతరం చెప్పారు. ఘోష్ ప్రభుత్వం పదవిలో కొనసాగే ప్రభుత్వం కాదని అన్నారు.

ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని న్యాయ విరుద్ధంగా రద్దుచేసిన గవర్నర్ ధర్మవీర తర్కపు ఐక్య సంఘటన నాయకులు సమావేశం ప్రారంభం కాగానే ప్రస్తావనకు తెస్తారని, శ్రీ జ్యోతిబసు అన్నారు.

12 గంటలకు కొద్ది నిముషాలు ముందు ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ శాసనసభ తరగతులలోని తన కార్యాలయానికి వెళ్ళారు. కాంగ్రెస్ సభ్యులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

"వందేమాతరం," "ఘోష్ జిందాబాద్" అంటూ నినాదాలిచ్చుకుంటూ కాంగ్రెస్ సభ్యులు ముఖ్యమంత్రిని లోపలికి తీసుకెళ్ళారు.

వరాసనర ప్రాంగణంలో అనిశ్చితంగా నినాదాలిచ్చే ఆచారం ఉందో లేదో తాను పరిశీలించానని తర్వాత స్పీకర్ బెనర్జీ విలేకరులతో అన్నారు. శాసనసభ తరగతులలోకి అన్నారు. శాసనసభ తరగతులలో నినాదాలు ఇచ్చినవారిపై పోలీసు చర్యలు ఉన్నాయో లేవో తనకు తెలియదని స్పీకర్ అన్నారు. ఐక్యసంఘటన సభ్యులు శాసనసభ ఆవరణలోకి అడుగుపెట్టగానే వారిపై పోలీసులు దాడులు చేశారు.

బెంగాల్ శాసనసభ స్పీకర్ ప్రకటన పూర్తిపాఠం—2వ పేజీలో

ఐక్యసంఘటన సభ్యులు ముఖ్యమంత్రిని లోపలికి తీసుకెళ్ళారు.

వరాసనర ప్రాంగణంలో అనిశ్చితంగా నినాదాలిచ్చే ఆచారం ఉందో లేదో తాను పరిశీలించానని తర్వాత స్పీకర్ బెనర్జీ విలేకరులతో అన్నారు. శాసనసభ తరగతులలోకి అన్నారు. శాసనసభ తరగతులలో నినాదాలు ఇచ్చినవారిపై పోలీసు చర్యలు ఉన్నాయో లేవో తనకు తెలియదని స్పీకర్ బెనర్జీ విలేకరులతో అన్నారు. శాసనసభ ఆవరణలోకి అడుగుపెట్టగానే వారిపై పోలీసులు దాడులు చేశారు.

వచ్చే సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్షుడు పదవికి ఎ. కె. వాటిల్ పేరును ప్రతిపాదిస్తూ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు పంపించారు. రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు.

వచ్చే జనవరి నాంగ్లీ జరిగే కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరికి తాను నామినేషన్ దాఖలుచేసే ఉద్దేశమైనా, ప్రధాని కామరాజ్ తర్వాత ఎవరు వస్తారని తెల్పుతున్నారు అని తరుణం విలేకరులు శ్రీ వాటిల్ ఎదుట ప్రస్తావించగా ఎలాంటి జవాబు చెప్పలేదు.

ఈ పేరును కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ప్రతిపాదిస్తూ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎతిపిలు పంపకాలు చేసిన ఒక పత్రాన్ని శ్రీ వాటిల్ తనతో తీసుకున్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సుఖాడియా సంసిద్ధత

న్యూఢిల్లీ నవంబరు 29

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఇద్దరూ కోరిన పక్షంలో కాంగ్రెస్ అధ్యక్షుడనని స్వీకరించేందుకు తాను సిద్ధంగా వున్నానని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

శ్రీ సుఖాడియా నేడు ప్రధాని ఇందిరా గాంధీతోనూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తోనూ తర్చలు జరిపారు.

వాటిల్ పోటీ

బొంబాయి నవంబరు 29

వచ్చే సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎ. కె. వాటిల్ పేరును ప్రతిపాదిస్తూ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు పంపించారు. రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు.

వచ్చే జనవరి నాంగ్లీ జరిగే కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరికి తాను నామినేషన్ దాఖలుచేసే ఉద్దేశమైనా, ప్రధాని కామరాజ్ తర్వాత ఎవరు వస్తారని తెల్పుతున్నారు అని తరుణం విలేకరులు శ్రీ వాటిల్ ఎదుట ప్రస్తావించగా ఎలాంటి జవాబు చెప్పలేదు.

ఈ పేరును కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ప్రతిపాదిస్తూ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎతిపిలు పంపకాలు చేసిన ఒక పత్రాన్ని శ్రీ వాటిల్ తనతో తీసుకున్నారు.

మోహన్ ధారియా పోటీ

కాంగ్రెస్ అధ్యక్షుడికి యువ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల తరపున రాజ్యసభ సభ్యుడు మోహన్ ధారియా (మహారాష్ట్ర) పేరు నేడు ప్రతిపాదించడం జరిగింది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితర 12 మంది సభ్యులు ప్రతిపాదన గోష్ఠికి హాజరై ధారియా పేరును ప్రకటించారు.

[illegible] కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉండబోతున్న శ్రీమతి ఇందిర, కార్యవర్గంను ఏర్పాటు చేశారు.

మైనారిటీకు చెందిన పార్లమెంటు సభ్యులు [illegible] కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషను దాఖలు చేసినట్లు సాదిక్ అలీ తెలియచేశారు.

వివిధ రకాల అవసరాలకనుగుణంగా ఆహార ఉత్పత్తుల్ని పెంచేందుకు కేరళ భారీ బోర్డు నిర్ణయించుకున్నదని బోర్డు ఉపాధ్యక్షుడు చెప్పారు.

వారణాసిలో ప్రతిపక్ష నాయకుల అరెస్టులు

వారణాసి నవంబరు 29

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దుచేసిన గవర్నర్ ధర్మవీర తర్కపు విరసంగా నేడిక్కడ జరిగిన ప్రదర్శన జరుపు నయత్నించగా విపక్ష ఉత్తర్వులను ఉల్లంఘించారని నెపంపై పోలీసులు 181 మందిని అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. మరి కాంగ్రెసులకు చెందిన నాయకులు, కార్యకర్తలు 81 మంది ఉన్నారు.

అరెస్టయిన వారిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ రాజ్ కిషోర్ ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ సమ్మార్‌గిరి జన కాంగ్రెసు నాయకులు శ్రీ దర్శన్‌సింగ్, మార్క్సిస్టు నాయకులు శ్రీ అంబికేశ్వర్‌సింగ్ ప్రభృతులు ఉన్నారు.

అరెస్టయిన కార్యకర్తలు పోలీసు స్టేషన్ ఆవరణలో బెంగాల్ గవర్నర్ ధర్మవీరకు వ్యతిరేకంగా నినాదాలు తగులబెట్టారు.

అరెస్టయిన విద్యార్థి నాయకులలో బెనారస్ యూనివర్సిటీ మాజీ అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీ అర్. జె. పాండే శ్రీ ఎస్. పి. సిన్హా ఉన్నారు.

బస్‌లు, ట్రామ్‌లు బంద్

డ్రైవర్లు, కండక్టర్లు గైర్ హాజరు

కలకత్తా నవంబరు 29

కండక్టర్లు డ్రైవర్లు మధ్యాహ్నం నుండి డ్యూటీలకు గైర్‌హాజరు కావటంతో కలకత్తాలో ఈరోజు ఆర్. టి. సి. బస్‌లు, ట్రామ్‌లు బంద్ అయినాయి

ఈ రోజు మధ్యాహ్నంవరకు నగరంలో ఎటువంటి సమ్మెలూ లేవని పోలీసు అధికారులు అన్నారు. ఎక్కడా ప్రదర్శనలు కూడా జరిగినట్లు వార్తలు లేవని చెప్పారు.

మధ్యాహ్నం కాగానే శాసనసభ సమీపంలో గల ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, కార్యాలయాలనుండి బయటికి వచ్చి, సాతపోస్టాఫీసువద్ద ప్రదర్శన జరిపారు. పి. సి. ఘోష్ ప్రభుత్వం పోవాలని నినాదాలిచ్చారు.

"పోలీసులు లాఠీలతో వారిని వెనక్కి నెట్టి వారిని అరెస్టుచేశారు.

మూడుచోట్ల లాఠీఛార్జులు

144 వ సెక్షన్‌ను ధిక్కరించి శాసనసభ ఎదుట చేరిన సమీపంలో పోలీసులు మూడు చోటులు లాఠీఛార్జి చేశారు.

శాసనసభ నిరవధికంగా వాయిదా పడగానే ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగులు హైకోర్టువద్ద టౌన్‌హాలువద్ద, శాసనసభ వద్ద గుమికూడారు. పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంలో 5 గురిని అరెస్టు చేశారు.

గత రాత్రి పొద్దుపోయిన తర్వాత 11 మంది ఐక్య సంఘటన కార్యకర్తల్ని పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టు చేశారు.

పి. సి. ఘోష్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమ సందర్భంలో యిప్పటికి 233 మందిని ముందు జాగ్రత్తల కోసం అరెస్టుచేశామని అధికారులు అన్నారు.

ఘోష్ పట్ల శాసనమండలి విశ్వాసం ప్రకటన

కలకత్తా, నవంబరు 29

పశ్చిమబెంగాల్ గవర్నర్‌చే రాజ్యాంగ విరుద్ధంగా ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠింపబడిన, నేడు శాసనసభలో స్పీకర్‌చే గుర్తింపబడని డాక్టర్ పి. సి. ఘోష్, ఆయన మంత్రివర్గం పట్ల నేటి మధ్యాహ్నం సమావేశమయిన శాసనమండలి మూజువాణి ఓటుతో విశ్వాసాన్ని ప్రకటించింది.

శాసనమండలిలోని కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ రవీంద్ర లాల్ సిన్హా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ఇన్‌క్విలాబ్ జిందాబాద్, డోహి ఘోష్ నశించాలి" అని ప్రతిపక్ష సభ్యులు పెద్ద పెద్దన అరుపులు కొడుతూనే ఉండగా తీర్మానం ఆమోదించారు.

అనంతరం శాసన మండలి నిరవధికంగా వాయిదా పడింది.

కేరళ ఆర్థికమంత్రి అస్వస్థతకు గురయిన కారణంగా ఆయనను పూర్తి విశ్రాంతి తీసికోమని డాక్టర్లు సలహా యిచ్చారు.

• • •

భారతదేశం కాస్త్రంగా యిచ్చిన రెండు శిక్షా విధానాలను ఎలిమినేట్ చేయటం ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ ద్వారా చేసింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ ధారియా పోటీ

కాంగ్రెస్ అధ్యక్షుడికి యువ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల తరపున రాజ్యసభ సభ్యుడు మోహన్ ధారియా (మహారాష్ట్ర) పేరు నేడు ప్రతిపాదించడం జరిగింది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితర 12 మంది సభ్యులు ప్రతిపాదన గోష్ఠికి హాజరై ధారియా పేరును ప్రకటించారు.

[illegible] కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉండబోతున్న శ్రీమతి ఇందిర, కార్యవర్గంను ఏర్పాటు చేశారు.

మైనారిటీకు చెందిన పార్లమెంటు సభ్యులు [illegible] కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషను దాఖలు చేసినట్లు సాదిక్ అలీ తెలియచేశారు.

శివసేన నాయకుడు ఠాకరే అరెస్టు

బొంబాయి, నవంబరు 29

థానా మున్సిపల్ కౌన్సిలర్‌ను గాయపరచి ఉద్రేకాలు రేగింపజేసి అసమాధానపరచేందుకై ప్రజలను రెచ్చగొట్టారు అనే నేరంపై నవంబరు 12 న థానాలో ప్రదర్శించిన పేరాలో ఎనిమిదవ శివసేన నాయకుడు శ్రీ ఠాకరేను నేడు పోలీసులు అరెస్టు చేశారు. అతర్వాత ఆయనను బెయిల్‌పై విడుదల చేశారు.

బెంగాల్ రాష్ట్రవ్యాపితంగా సార్వత్రిక సమ్మె, హర్తాళ్ నేడే

కలకత్తా, నవంబరు 29

రేపు బెంగాల్ రాష్ట్రవ్యాపితంగా 24 గంటల సార్వత్రిక సమ్మెను, హర్తాళ్‌ను జరపాలనే తన నిర్ణయాన్ని బెంగాల్ రాష్ట్రీయ సంగ్రామ సమితి నేడు పునరుద్ఘాటించింది.

సంగ్రామ సమితి కన్వీనర్లు శ్రీయుతులు జతీన్ చక్రవర్తి (ఎం. ఎల్. సి.) మనోరంజన్ రాయ్‌లు నేడు ఒక పత్రికా ప్రకటన విడుదలచేస్తూ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలదోసి, శ్రీ ఘోష్ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తోడుతో రాష్ట్రగవర్నర్ నెలకొల్పిన రాజ్యాంగ విరుద్ధమని తమ అభిప్రాయాన్ని స్పీకర్ నేడు తన ప్రకటనద్వారా స్పష్టీకరించారని, పేర్కొన్నారు.





వైద్య ఉద్యోగుల నిరాహారదీక్షలు

మరికొన్ని కేంద్రాలలో రెండవ రోజు కొనసాగింపు

విజయవాడ, నవంబరు 29

ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ నిర్ణయానుసారం నిన్న రాష్ట్రమంతటా వివిధ కేంద్రాలలో ప్రారంభమైన నిరాహార దీక్షలు నేడు కూడా కొనసాగుతున్నవి

ఏలూరులో

ఏలూరు, నవంబరు 28

ఏలూరులోని హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రి ఎదుట జిల్లా వైద్యోద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 13 మంది నేడు నిరవధిక నిరాహారదీక్ష జరిపారు. వీరిలో నలుగురు ఉపాధ్యక్షులు శ్రీ పి. హెచ్. చంద్రరావుకూడా ఉన్నారు.

దీక్ష నడుపుతున్న వారిలో 6 గురు ఏలూరు, ఇద్దరు నర్సాపురం, 5 గురు తణుకులకు చెందిన వారు.

తణుకులో నిరాహారదీక్షకై ప్రయత్నించగా అప్పటి డాక్టరు అందుకు నిరాకరించినందున ఆ ఉద్యోగులు కూడా ఏలూరులోనే దీక్ష జూనారు. అందుకు ముందు జరిగిన సభకు ప్రదేశ్ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. అప్పారావు అధ్యక్షతవహించి ప్రసంగించారు. నిరాహారదీక్షలకు ప్రాంత కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణారావు సన్మానం చేశారు. (వి. వి.)

నల్లొండలో

నల్గొండ, నవంబరు 28

రాష్ట్ర వైద్యోద్యోగుల యూనియన్ ఆదేశానుసారం నేడు ఇక్కడి జిల్లా వైద్యోద్యోగుల యూనియన్ అధ్యక్షులు అడ్వొకేట్ శ్రీ రామచారంగారావు. ప్రధాన కార్యదర్శి శ్రీ రంగయ్య, ప్రెస్ యూనియన్ కార్యదర్శి శ్రీ అబ్దుల్ కాదర్ నాయకత్వాన పెద్ద ఊరేగింపు తీశారు. తమ న్యాయసమ్మత కోర్కెలకు వంజరించిన నిరాహార వ్రతులను పరామర్శించారు. (వి. వి.)

విద్యుత్ కార్మికుల నిరాహారదీక్ష

గుంటూరులో రెండవరోజు

గుంటూరు, నవంబరు 29

గుంటూరు విద్యుత్ కార్మికులు నిన్న ప్రారంభించిన నిరాహారదీక్ష నేడు రెండవ రోజుకూడా కొనసాగుతున్నది. తంతి సిబ్బంది యూనియన్ కార్యదర్శి శ్రీ అబ్దుల్ కాదర్ నాయకత్వాన పెద్ద ఊరేగింపు తీశారు. తమ న్యాయసమ్మత కోర్కెలకు వంజరించిన నిరాహార వ్రతులను పరామర్శించారు.

ఢిల్లీ ఉపాధ్యాయులకు విద్యామంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 29

తమ కోర్కెల సాధనకోసం డిసెంబరు 1 నుండి సమ్మె చేయాలని నిర్ణయించిన ఢిల్లీ ఉపాధ్యాయులను, ఆ ప్రయత్నం విరమించవలసిందిగా కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడు విజ్ఞప్తి చేశారు.

లోక్‌సభలో ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబు చెబుతూ ఆయన ఉపాధ్యాయుల పరిస్థితి మెరుగుపర్చడానికి ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నిస్తున్నదని అయన అన్నారు.

రేపటికి, ఎల్లుండిగాని ఉపాధ్యాయ ప్రతినిధులతో సంప్రదించుట జరపడానికి తాను సిద్ధంగా వున్నానని అయన ప్రకటించారు.

నల్లొండ జిల్లాలో విద్యార్థి సమ్మె కొనసాగింపు

పలు ప్రాంతాల్లో పోలీసు దమనకాండ

నల్గొండ, నవంబరు 28

ట్యూషన్ ఫీజుల హెచ్చింపును వ్యతిరేకిస్తూ మిర్యాలగూడ, భోనగిరి, నందనం అలేరు విద్యార్థులు సమ్మె చేస్తున్నట్లు వార్తలు అందుతూనే వున్నాయి

7 గురు అలేరు విద్యార్థులు పోలీసుల నిర్బంధంలో వున్నట్లు తెలియ వచ్చింది.

మిర్యాలగూడ విద్యార్థులు ఆర్. టి. సి బస్సుపై రాళ్ళు రువ్వినట్లు అరికాడులు తెలియ జేశారు. నాగిరెడ్డిపల్లె బస్ స్టేజీవద్ద బస్సులను హాని చేస్తారనే అనుమానంతో ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కొంత మంది పోలీసు జవానులు 10 మంది విద్యార్థుల చుట్టు ముట్టారు. బొబ్బిలి విద్యార్థులు సమ్మెలో ఈరోజు మధ్యాహ్నం 3.10 నంతర్వరుగు విద్యార్థులు బస్సులపై రాళ్ళు రువ్వారని అరికొందరు తరం

కరీంనగర్ పౌర సమితి తీర్మానం

కరీంనగర్, నవంబరు 28

ఈ నెల 22 వ తేదీన కరీంనగర్ పట్టణ పౌరులు పరామర్శిస్తే విద్యార్థులపై స్థానిక పోలీసులు కారుల నిరంకుశ తర్యలకు అనుమతి అరికాడులనూ, ప్రత్యేకంగా ట్యూషన్ ఫీజును పెంచి ఇంత గందరగోళానికి పాల్పడ్డ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వెంటనే ప్రభుత్వం ఫీజు హెచ్చింపును విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసుల పాశవికంగా ప్రవేశించి తమ బలాన్ని ఉపయోగించినారు అనుమానిస్తూ ఉన్నారని అడ్వొకేట్ శ్రీ నర్సయ్యగారు తెలియ జేశారు.

దెబ్బలు తిన్న విద్యార్థులకు వైద్యం చేసేందుకు నిరాకరించిన అనుమతి అరికాలను వీరు తీవ్రంగా విమర్శించారు

బీబీనగర్‌లో 70 మంది విద్యార్థుల అరెస్టు

బీబీనగర్, నవంబరు 29

ట్యూషన్ ఫీజు హెచ్చింపును వ్యతిరేకించేందుకు నల్గొండజిల్లా బీబీనగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 23 వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు.

ఈరోజు అంగడి వెంబడే ఉపనగరిగా వున్న రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వస్తాయి పోలీసులు పాఠశాలలోకి తోసుకుని విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జి చేశారు. 70 మంది విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి వారిని ఉపనగరికి తరలించారు.

కాంగ్రెసు అధ్యక్షునికి ఎస్. కె పాటిల్ పేరున దొంబాయికి చెందిన 10 మంది వ్యక్తులు ఈ రోజు లాంతరంగా వ్రాసిపాడారు.

తిరుపతియూనివర్శిటీ కళాశాలల విద్యార్థుల సమ్మె : పరీక్షా విధానాన్ని సంస్కరించాలని డిమాండ్

తిరుపతి, నవంబరు 29

పరీక్షకు పరీక్షకు మధ్య వ్యవధి వుండాలనీ, పరీక్ష ఫీజులను, ట్యూషన్ ఫీజులను తగ్గించాలనీ జనరల్ ఎక్యుకేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థులు అనేక పట్టణాలలో ఈ రోజు ఉదయం నిరవధిక సమ్మె ప్రారంభించారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఎవ్వరూ ఈ రోజు క్లాసులకు హాజరుకాలేదు. విద్యార్థులు తమకోర్కెలను తెలియచేస్తూ నినాదాలిస్తూ పట్టణవీధులలో పెద్ద ఊరేగింపు జరిపారు.

పోలీసు బందోబస్తు

తమ కోర్కెల సాధనకోసం ప్రాకారంలోని తిరుపతి ఓరియంటల్ కళాశాల విద్యార్థులనుకూడా సమ్మె నవంబరు 27 నుండి కొనసాగుతున్నది.

విద్యార్థులను తమవైపు లాగుకోవటమనే పోలీసులనైజాయితీ అనుమానంగానే వున్నదని వారిలో ఎన్నడూ పోలీసు వీధులలో గస్తీ ప్రారంభించారు

కావలి విద్యార్థుల సమ్మె

పరీక్ష విధానాన్ని సంస్కరించాలని కోరుతూ కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థులు ఈ నవంబరు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. నవంబరు 27 నాడు తిరుపతిలో జరిగిన విద్యార్థి ప్రతినిధుల సమావేశపు ఆదేశానుసారం ఈ సమ్మె జరుగుతున్నది.

నెల్లూరులో

పరీక్షలు, పరీక్షకు మధ్య వ్యవధి వుండాలనీ, పరీక్ష విధానాన్ని సంస్కరించాలనీ కోరుతూ నెల్లూరు వి. ఆర్. కళాశాల విద్యార్థులు ఈనెలలోనే సమ్మె సాగించారు

నవంబరు 27 వ తిరుపతిలో జరిగిన వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థి ప్రతినిధుల సమావేశం, ఈ సమస్యలపై అన్ని అనుబంధ కళాశాలలూ సమ్మె ప్రారంభించాలని నిర్ణయించింది.

50 శాతం ట్యూషన్ ఫీజును తగ్గించాలని కోరుతూ రాష్ట్ర కళాశాల విద్యార్థుల సమితి ఈ రోజులలోనుండి సమ్మె జరుపుతున్నారు.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడుగా మెక్‌నమారా

బ్యాంక్ ప్రతినిధి ధృవీకరణ

వాషింగ్టన్, నవంబరు 29

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడుగా అమెరికా రక్షణ మంత్రి మెక్‌నమారా నియమింపబడ్డారని బ్యాంక్ ప్రతినిధి సోమవారం ధృవీకరించారు

మెక్‌నమారా నియామకాన్ని ధృవీకరించారనీ, రేపు బ్యాంక్ డైరెక్టర్ల సమావేశం జరుగుతుందనీ అని అడిగిన ప్రశ్నకు ఆ ప్రతినిధి జవాబు చెప్పలేదు.

మెక్‌నమారా నియామకాన్ని నియమిస్తే అమెరికా అధ్యక్ష కార్యాలయంగాని. రక్షణ కార్యాలయం ఇంతవరకు నోరు మెదపలేదు.

జాతీయ ప్రయోజనాలదృష్ట్యా బ్యాంకుల జాతీయకరణ

అత్యవసరమని అఖిల భారత బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, నవంబరు 29

బ్యాంకుల జాతీయకరణ అన్నది ఒక రాజకీయ సిద్ధాంతం కాదని, జాతీయ ఆర్థికాభివృద్ధి ప్రయోజనాల దృష్ట్యా చాలా అత్యవసరమైనచర్య అని అఖిల భారత బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ నేడిక్కడ చెప్పారు

హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు స్టాఫ్ అసోసియేషన్ 20వ వార్షికోత్సవాల సందర్భంగా అయన నేడిక్కడ సభకు గోష్ఠి జరిపారు. దేశ అర్థిక, పారిశ్రామిక పెట్టుబడులపై కొద్ది మంది గుత్తాధిపత్యాన్ని అంతమొందించేందుకు సామాజిక అదుపుకాని వంటి ఉపకారాంతి తర్యలు వినియోగపడవని, సమూలాగ్రమైన తర్యలు అవసరమని చెప్పారు ఏ వర్తమాన రీతిలో అయినా ఉండాలనీ అదుపుకాని అవసరమని, అది బ్యాంకింగ్ పెట్టుబడిని జాతీయం చేయడం ద్వారానే సాధ్యమవుతుందని.

దేశ ఆర్థికాభివృద్ధిదృష్ట్యానే బ్యాంకులను జాతీయం చేయాలని అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నదని శ్రీ ప్రభాకర్ చెప్పారు.

అధికశక్తి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావటంగా ఉన్నదనీ, దేశంలోని సమస్యలపైన, అధిక పెట్టుబడి సంస్థలపైన పూర్తి అదుపుకాని కలిగి వుండేందుకు జాతీయకరణ అవసరమైన తర్యలుగా అయిన అన్నారు. ప్రస్తుతం దేశాన్ని ఆవరించిన ఆర్థికసంక్షోభ దృష్ట్యా కూడా ఇది అవసరం. బ్యాంకుల జాతీయకరణ జరిగి నట్లయితే ప్రజాకోటా ప్రాధాన్యతలు కలుగుతాయి. ప్రస్తుతం ప్రయివేటీకరణ వల్ల ఎక్కువ ప్రయోజనం పొందుతున్నది పారిశ్రామిక సంస్థలు మాత్రమే అని అన్నారు.

ఈ సంక్షోభానికి దారితీసిన ప్రాథమిక విధానాలను, కార్మికవర్గంపై అనుసరిస్తున్నవారికి వ్యతిరేకంగా దేశంలోని ఇతర ట్రేడ్ యూనియన్లతో కలసి పోరాటాలు సాగించాలని అఖిలభారత బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ కృతనిశ్చయమైనదని, గ్రామీణప్రాంతాలలో బ్యాంకుల విస్తరణ కొనసాగుతుందనీ, ఇప్పటికే 5 రోజులనుండి సమ్మె జరుపుతున్నామనీ అయన అన్నారు.

బెంగాల్ శాసనసభ వాయిదా

(1 వ పేజీ తరువాయి)

కర్నల్ తన్ పట్టిన్ద తర్యగా మేము భావించడం లేదు నవంబరు 27 నుండే శాసన సభను సమావేశ పర్చటం కూడా పట్టిన్ద మయిన చర్యకాదు. ఒకవేళ సమావేశం జరిగినా అని చెప్పడో అనవస్త్రం చేశారు

ఈ పరిస్థితి దృష్ట్యా. శాసనసభలో పీఠ ఏర్పాటును మార్చటం తగదని అన్నారు. ఈ విషయమై స్పీకర్‌తో ఈ రోజు మాను సర్చించుతానని తెలిపారు.

సి. పి. హోస్ మంత్రివర్గంపట్ల విశ్వాసం ప్రకటిస్తూ 120 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు వంతకాలంలో శాసనసభ స్పీకర్‌కు ఒక తీర్మానం అందజేశారు. బెంగాల్ శాసనసభ కార్యదర్శి డ్వార్ సి. పి ముందర అన్నారు.

ఇటువంటి తీర్మానాన్ని పి. డి యస్ సభ్యులు కూడా అందజేశారని అన్నారు తమ బలం 188 పెరిగిందని పి డి యస్ నాయకుడు శ్రీ మజుందార్ ఒక ప్రకటన చేశారు

లోక్‌సభలో వాయిదా తీర్మానం

డిప్యూటీ స్పీకర్ నిరాకరణ

న్యూఢిల్లి, నవంబరు 27

నేడు లోక్‌సభలో సభా కార్యక్రమాన్ని అత్యావశ్యకంగా నిలిపివేసి ఎత్తివేయబడిన ఆహారధాన్యాల సరఫరా గురించి చర్చించాలన్న ప్రతిపక్షాల ప్రతిపాదనను డిప్యూటీ స్పీకర్ శ్రీ కాలీపాండే తోసి పేశారు.

సమాజవాదులతోసహా విపక్షం అనంతరం యస్. యస్ పి. పక్షనాయకుడు శ్రీ లిమయే నరసింహుడు ఈ ప్రతిపాదన తెస్తూ ఆహారధాన్యాల సరఫరా విషయం పార్లమెంటు సమక్షంలో అనుమతి లేకుండా ఓటింగ్ చర్చ నిర్వహించడం సరైన పద్ధతి కాదనీ, సరఫరా పరిస్థితి తప్పనిసరిగా పార్లమెంటు ముందు ఉంచవలసి వుంటుందనీ అన్నారు. అత్యవసర పరిస్థితిలో అవసరమైనప్పుడు ఆర్థికశాఖ ఏ ప్రాంతాలకు ఆహారధాన్యాలు సరఫరా చేయాలనే విషయం పార్లమెంటు సభ్యులకు తెలియజేయడం ఆనవాయితీ అని అన్నారు.

ఈ సమస్యపై ఓటింగ్ జరపాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ఆహారధాన్యాల సరఫరా విషయం పార్లమెంటు సభ్యులకు తెలియజేయడం ఆనవాయితీ అని అన్నారు

విశాలాంధ్ర

భారత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి!

బీహారు కొత్త గవర్నరు నియామకంలో రాష్ట్ర మంత్రివర్గ సలహాను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. బీహారు ముఖ్యమంత్రి అనమ్మతిని ఖాతరు చేయకుండా, మాజీ కాంగ్రెసు మంత్రి నిత్యానందకిమంగోను బీహారు గవర్నరుగా నియమించింది.

కాంగ్రెసుపార్టీ పెత్తనాన్ని పునరుద్ధరించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం గతవారంలో మూడు రాష్ట్రాలలో గవర్నర్ల అధికారాన్ని దుర్వినియోగం చేసింది. పశ్చిమ బెంగాల్, పంజాబులో కాంగ్రెసు తాబేదారీ ప్రభుత్వాలను గద్దె ఎక్కించింది. హర్యానాలో రాష్ట్రపతి పాలన పేరుతో దొడ్డిదారిన తమ పార్టీ పెత్తనాన్ని స్థాపించుకుంది.

పై ఉదాహరణలన్నీ ఒకే సత్యాన్ని నిరూపించాయి. కేంద్ర ప్రభుత్వం నల్లేరుపై బండి తోలిన చందంగా రాష్ట్ర స్వపరిపాలనను కాలదన్నేస్తూ వస్తోంది. ముప్పిపాలిటీలు వగైరా స్థానిక ప్రజా సంస్థల విషయంలో లోగడ కాంగ్రెసు పాలకులు అనుసరించిన నియంతృత్వ ధోరణినే రాష్ట్రమంత్రి వర్గాలను రద్దుచేయడంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించింది.

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలవల్ల భారత ప్రజాస్వామ్యాన్ని అగ్నిపరీక్ష ఎదుర్కొంటున్నది. నియంతృత్వధోరణికి అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత భారత ప్రజానీకమంతటిపై వుంది.

ఎన్నికల్లో వ్యక్తమైన ప్రజాభీష్టం ప్రకారం ఏర్పడిన రాష్ట్ర మంత్రివర్గాలను రద్దుచేసే అధికారం కేంద్రానికిలేదని ప్రజానీకం ఎలుగెత్తి చాటాలి.

కాంగ్రెసు తాబేదారులుగా వ్యవహరించే పూనరివెల్లి మంత్రి వర్గాలకు పరిపాలించే హక్కులేదని నిరూపించాలి.

బెంగాల్, పంజాబ్ హర్యానాలలో తిరిగి ఎన్నికలు జరుపడమొక్కటే భారత ప్రజాస్వామ్య రక్షణకు సరియైన మార్గం. ఇందుకొరకు యావద్భారత ప్రజలు దీక్షవహించి పోరాడాలి.

ప్రజాస్వామ్య రక్షణకు జరుగుతున్న ప్రస్తుత పోరాటంలో పశ్చిమ బెంగాల్ ప్రజలు అగ్రగాములుగా వున్నారు. అన్ని రాష్ట్ర ప్రజలు, ప్రజాస్వామ్య రాజకీయపార్టీలన్నీ ఈ పోరాటాన్ని బలపరుస్తున్నాయి. కాంగ్రెసు నియంతృత్వాన్ని ఓడించేందుకు కార్మిక కర్షక ప్రజాసంఘాలన్నీ దీక్ష వహించాయి.

ప్రజాశ్రేయస్సును కోరేవారందరు, భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంక్షించే వారందరు ఐక్యంగా పోరాడితే విజయాన్ని పొందించితీరుతాం!

కాంగ్రెసు నియంతృత్వం నశించాలి!

భారత ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!!

వైద్య ఉద్యోగుల కోర్కెలు

క్రొంత్తవి ఎలుకను పట్టిన చందంగా తయారైన కృష్ణారావు ఏకసభ్య వేతనసంఘ నివేదిక రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరి అభిశంసనకు గురియయింది. ఈ సిఫారసులు ఏ ఒక్క తరగతి ఉద్యోగులను సంతృప్తి పరచలేదు. అందుచే ఈ నివేదిక సిఫారసులను ప్రక్కనుబెట్టి ద్విపక్ష సంప్రతింపులద్వారా జీతాలను, ఎలవెన్సులను నిర్ణయించాలని ఉద్యోగులు కోరుతున్నారంటే అది అసమంజసమైన విషయం ఏమీకాదు.

అదేవిధంగా రాష్ట్రంలోని వైద్య ఉద్యోగులు తమ వేతన స్కేళ్ళలో ఈ సిఫారసుల మూలంగా జరిగిన అన్యాయాలను లోనుగులను ద్విపక్ష ఒప్పందం ద్వారా తొలగించాలని కోరుతున్నారు. ఈ కోర్కెలతోబాటు తమ సర్వీసు భద్రతకు, సీనియారిటీకి సంబంధించిన ఇతర సమస్యలను దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉంచుతున్నందుకు, తమ విజ్ఞప్తులను పెడచెవిని పెడుతున్నందుకు నిరసనగా 28 వ తేదీనుండి రాష్ట్ర వ్యాపితంగా నిరాహారదీక్షలు కూడా ప్రారంభించారు.

నిత్య ప్రజోపయోగమైన ఈ శాఖలోని ఉద్యోగులపట్ల ప్రభుత్వం ఇంత అలక్ష్య భావం చూపడం ఎంతమాత్రం భావ్యంకాదు. వారు ఇంకా తీవ్రమైన కార్యాచరణకు పూనుకొనేవరకు పరిస్థితులను దిగజారనివ్వక వైద్యఉద్యోగుల సంఘ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి చర్చలు జరిపి వారి కోర్కెలను వెంటనే ఆమోదించుతుందని ఆశిస్తున్నాం.

కందిగ్రామ భూస్వామి, పట్వారీల దురాగతాలు

సంగారెడ్డి నవంబరు 10

మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకా కంది గ్రామం తాలూకా భూస్వామియగు యానిపుడ్డివ్ అనే రిటైర్డు కలెక్టర్ తన ఉద్యోగ కాలంలోని అక్రమార్జన యందలి భాగమగు కంది గ్రామంలో తన ముఖ్య (కుటుంబస్తుల) పేరిట సంపాదించియున్న మెరట్ భూములను యిప్పటికి సుమారు 40 సంవత్సరాలుగా పేదలకు క్రమంగా సేద్యం చేస్తున్నారు. కానీ అతడు అగ్రమఖ్యులైన రెడ్డిజమీందారులకు పనిచేసి పట్టు డాలగు రైతులను, మామిడిపల్లి కంది గ్రామాల పేదరైతులపేర్లను సాగుదార్లు కాలం నందు నమోదుచేయకుండా అక్రమమార్గాలలో దింపుకుంటూ వచ్చి ప్రజాస్వామ్యమును గౌరవించి ముందుజాగ్రత్తలతో తమ పేరటయున్న యిప్పటి మొత్తం 600 యకరాల భూమినహా స్థిరఆస్తులను సుమారు 6 లక్షల రూపాయలకు క్రయం యేర్పడుచుకొని యిప్పటివరకు సాగుదార్లను వారి వారి పేర్లు వ్రాయకయుండి భూస్వాములకు అండదండలుగా నిలిచి పాగుదార్లు పేదఖర్ కార్యాలయంలో విద్యావంతులుగా వ్యవహరిస్తున్న ఎట్వారీ యగు లక్ష్మారెడ్డికి తదితర ముఖ్య నాయకమ్మన్యులకు భూస్వాముల వంతపాటగాండ్రను దూరి కట్టాలు, ముడుపులు, కానుకలుగా ఎరిస్తూ వాగ్దానాలు చేసుకున్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల మూడు గ్రామాలకు చెందిన సాగుదార్లగు 33 కుటుంబాలవారే గాక 15 కుటుంబాలవారు లోగడ నే అనిశ్చితమైన క్రయములు పొందియున్నవారు ప్రతం వ్యవసాయ కూలీలుగా మారిగల పరిస్థితి ఏర్పడినట్లు కలెక్టర్, తహశీల్దార్ లకు కమ్యూనిస్టు పార్టీ తాలూకా సెక్రటరీ శ్రీ కె. నారాయణ రెడ్డి నాయకత్వాన సాగుదార్లు పశుకుటుంబములు వెళ్ళి మహజర్లు అందజేస్తూ ప్రస్తుతం భూమిపై హక్కులేగా యున్న పేదలు ఎంతటివారు అనికి చేసి ఎట్వారీ అక్రమ ప్రవర్తన పట్ల యీ సందర్భంగా రైతులకు జరిగిన నష్టమును నిరోధించాలని కోరారు. అటుపై రిటైర్డుపోయిన భూస్వాముడు మరియు రంతగొండి పెద్దమనుషులు అనేక కుట్రలు జరిపి నిజమైన సాగుదార్లు తమ పేరట పట్టాలు పొందకుండా అడ్డుపడుతున్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు కేవలం కాగితాలపై మాత్రమే పట్టాలు పొందిన వారందరికీ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఇదంతా ఒక పెద్ద కుట్ర. ఇందులో ఎట్వారీ, పట్వారీ, రెవెన్యూ అధికారులు పాల్గొనడం న్యాయ సమ్మతమని అంగీకరించింది.

జోతేదార్ల, పెట్టుబడిదార్ల దోపిడికి వ్యతిరేకంగా ప్రజలపక్షాన బెంగాల్ ఐక్యసంఘటన కృషి

ప్రజానీకం సంతోషంతో నిర్మించుకొన్న మంత్రివర్గాన్ని గవర్నరు 'ధర్మవీర' అర్థరాత్రి ఆదేశాన కత్తిచరులు పాయంతో విధ్వంసం చేశారు. ఈ ప్రజాతంత్ర విధాన నిధ్వంస చర్యను సత్తంచరులు హర్షించారు కాని, కార్మికులు కర్షకులు సామ్యా ప్రజలు క్రోధంతో వీధులలోకి వచ్చేశారు.

ఐక్యసంఘటన పట్ల ప్రజలలో ఇంత అభిమానం ఏర్పడటానికి కారణం ఏమిటి?

దానికి కారణం అయిన ఐక్యసంఘటన ప్రభుత్వపు వివిధ కార్యకలాపాలను పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు పత్రిక కాలాంతర్ వ్యాసం నుండి సంగ్రహంగా దిగువనిస్తున్నాం.

చట్టాలా? సంకెళ్ళా?

ఐక్యసంఘటన మంత్రివర్గం పాలన సాగించిన తొమ్మిది నెలలో మొదటి ఆరునెలలూ ఒకదాని తరువాత ఒకటి భయానకమయిన క్షుద్రంనూ, దుష్ప్రచారాలనూ ఎదుర్కొనవలసి వచ్చింది. సాధారణ ప్రజానీకం తోడ్పాటు వుండడం చేతనే ప్రభుత్వం హఠాత్ మొనయిన ప్రతికూలతలో నడిచిన దురంతాలను ధీటయినంతగా ఎదుర్కొగలిగింది.

కలకత్తాలో మార్చి 29 న హిందువులకూ ముస్లిములకూ మధ్య జరిగిన మతకలహాలను ఐక్యసంఘటన ప్రభుత్వం ఒక్క రోజులో అదుపులో పెట్టగలిగింది. ఇంతకుపూర్వం కలకత్తాలో అనేక పర్యాయాలు మతకలహాలు జరిగాయి. కాని, ఏనాడూ కూడా ఒక్కరోజులో అగ్ని వల్లారిన పరిస్థితులేదు. ఇప్పుడు ఇదంతా జరిగినా కాంగ్రెసు పాలనలో కన్నా ఎంతో బాగా కాపాడబడినాయి. అంతకుముందు సంవత్సరం ఒక్కదాన్లోనే కాంగ్రెసు పాలిత కాంగ్రెసు ప్రభుత్వం పదివేలమందికి పైగా పోలీసులను అర్పణ చేసింది. సాధారణ ప్రజల కొనుగోళ్ళనుంచి తమను కాపాడుకొనేందుకు పశ్చిమ బెంగాల్ బయటినుంచి మూడు బెటాలియన్ల సాయుధ పోలీసులను రప్పించి స్థిరంగా అడ్డుపెట్టుకొంది.

ప్రజాతంత్ర ప్రభుత్వం పునఃప్రతిష్ఠ

ఈ రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని తిరిగి సంపాదించేటందుకు పునాదుల నుండి ఐక్యసంఘటన ప్రభుత్వం కృషి చేయవలసి వచ్చింది.

17 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వం ప్రజా రక్షణపథం బలంతో బతుకుతూ వచ్చింది. దానిని ఐక్యసంఘటన ప్రభుత్వం రద్దుపరిచింది. కాంగ్రెసు ప్రభుత్వం పదవులలేకుండా జైళ్ళలో పెట్టిన వారందరినీ విడుదల చేసింది.

వెనుకటి అహోరాత్రాందోళన కాలంలో కేసులు పెట్టిన వారందరినీ విడిచిపెట్టారు. ప్రెసిడెన్సీ కాలేజీ విద్యార్థులమీద పెట్టిన కేసులన్నీ ఉపసంహరించారు.

ప్రభుత్వోద్యోగుల ప్రత్యే. యూ. హక్కులు

ప్రభుత్వోద్యోగుల ఏ రాజకీయపార్టీలోనూ సభ్యులుగా వుండరాదు. వారితో ఏ సంఘమునయినా ధర్నూ పెట్టుకోకూడదు ఈ నిబంధన క్రింద కాంగ్రెసు పాలనలో అనేకానేక మంది ప్రభుత్వోద్యోగులను పోగొట్టుకొన్నారు ఈసువ్వ నియమాలన్నింటినీ ఐక్యసంఘటన ప్రభుత్వం రద్దుపరచింది. ప్రెస్ యూనియనుపోరాటాలలో ఎదుర్కోగల సాధ్యతను న్యాయ సమ్మతమని అంగీకరించింది.

సంస్కృతిపై నిర్బంధాల రద్దు

వెనుకటి కాంగ్రెసు ప్రభుత్వపు కూర దృష్టి పశ్చిమ బెంగాల్ సాంస్కృతిక రంగం మీద కూడా ప్రసరించింది. సాంస్కృతిక కార్యక్రమాలను స్వేచ్ఛగా జరుపుకోకుండా అనేక విధి నిషేధాలను పెట్టింది.

నాటకం ప్రదర్శించే అనుమతి కోసం ఎవ్వరూ పోలీసుల్ని, జిల్లా అధికారుల్ని అడగ నవిలేదని ఐక్యసంఘటన ప్రభుత్వం కనిపించింది.

భూ సంస్కరణలు

పేద రైతులు ఇతర గ్రామీణ ప్రజల ప్రయోజనాలకోసం ఐక్యసంఘటన ప్రభుత్వం అనేక తర్యాదు తీసుకొంది.

ఇళ్ల స్థలాలు కూడా లేని పేద గ్రామీణ కుటుంబాలకు ప్రభుత్వం భూములనుంచి కుటుంబానికి పావు ఏకరా (రమారమి 380 చదరపు గజాలు) భూమి మంజూరు చేశారు.

• అనేకవోల్ల భూములు ఎంతో కాలంగా అనుభవిస్తున్నవారికి కూడా పట్టాలు లేవు.

వీరికి పట్టాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమయింది.

• భూ సంస్కరణల సంబంధ కమిటీని పునర్నిర్మిస్తున్నారు ఈ ఏడాది వ్యవసాయ భూములకు పట్టాలివ్వడం విషయమై కొత్త విధానం చేపట్టారు.

భూ సంస్కరణలను వేగవంతం చేయడానికి కాంగ్రెసు ప్రభుత్వాలు అవసరాన్ని చేశాయి. నిర్లక్ష్యం చేశాయి వలితంగా ఈ సమస్య క్లిష్టమయింది. చిరకాలంగా భూసంస్కరణల కోసం ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అయితే కాంగ్రెసు ప్రభుత్వాలు సాగించిన దురంతాలకు అంతేలేదు.

సర్వర్ బరీ మొదలు ఈ సమస్యకు మూర్తీభవించారు. ఈ సమస్యను పరిష్కరించేటందుకు ఐక్యసంఘటన ఎదుర్కొన అవసరమైన ఏర్పాట్లు చేసింది.

ఉద్యోగులకు ఆర్థిక సహాయం

ప్రభుత్వం తనకున్నంతలోనే పేదలయిన వుద్యోగుల విషయం మరచిపోకుండా వారం పెరుగుదల దృష్ట్యా మే 1 నుంచి ప్రభుత్వోద్యోగులకు పురిత్యాన్ని హెచ్చించింది. అంతేకాదు ఎదుర్కొన్న సంవత్సరంలోని ఎనిమిది కనుపురిత్యాన్నికూడా పెంచింది. కార్పొరేషను మునిసిపాలిటీలలోని సాధారణోద్యోగులు జీతాలు భత్యాలు పెంచేటందుకు ఈ మంత్రి వర్గం తర్యాదు తీసుకుంది.

కౌలుదార్ల బేదఖళ్ళ నిరోధం

కౌలుదార్ల సమస్యను పరిష్కరించేటందుకు ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రారంభం నుంచి గట్టి కృషి తీసుకొంది. కౌలుదార్లను తద్దనిపిడ్డంగా బేదఖళు చేయకుండా నిరోధించేటందుకు ప్రభుత్వాధ్యాలు మాలకు ఆదేశాలు పంపబడినాయి. ఎంతటి పెద్దిచోట భూమి సాగు చేస్తున్న వారుగాని ఆక్కడి ప్రజలను ఇతర వస్తువులతో బలవంతం చేయకుండా ప్రభుత్వోద్యోగుల మీద అంకితపెట్టేను.

పాల సరఫరా

పాల సరఫరాకై ఐక్యసంఘటన ప్రభుత్వం 'రైతు పాలకుల' ఏర్పాటుకు పూనుకుంది. ఇటీవల దుర్గాపూర్, సిలిగురిలో రైతు పాలకులనే కొల్పబడ్డాయి ఈ శాఖలో ఉద్యోగులను పెంచడానికి ప్రభుత్వం పూనుకుంది పాలకత్వ త్తిపెంచేటందుకు అనేక తర్యాదులు తీసుకొని ఐక్యసంఘటన ప్రభుత్వం తాను పనిచేసిన ఈ కొద్ది కాలంలోనే సాధారణ ప్రజలకు సహాయపడగలదై ఎంతో కృషి చేసింది.

(మిగతా 2 వ పేజీలో)

పి. సి. ఘోష్ మైనారిటీ ప్రభుత్వ ఘనత!

గత తొమ్మిది నెలలో ఐక్యసంఘటన ప్రభుత్వం రాజకీయ కారణాలకై ఒక్కరినీ అరెస్టు చేయలేదు ఏ రాజకీయ నాయకుడి మీదా ప్రజా రక్షణ చట్టాన్ని ఉపయోగించలేదు రాజకీయ కారణాలతో ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించలేదు కాని...

చట్ట విరుద్ధ మంత్రివరం ఏర్పడిన ఒక్క రోజులో...

అరెస్టయిన వారెందరు? వేలకు వేలు! అదే పి. సి. ఘోష్ మైనారిటీ ప్రభుత్వఘనత!

మహాకవి గురజాడ జయంతి: నవంబరు 30

గురజాడకు శ్రద్ధాంజలి

(నవంబరు 30 వ తేదీ మహాకవి గురజాడ జయంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం-సం)

సవ్యాంధ్ర సాహిత్యానికి
నాంది పల్కి: వెలుగు
జాడలు చూపిన - గురజాడ!
ఓ తేజో మూర్తి!

నీకు మా శ్రద్ధాంజలి

సాహిత్య మార్గాన
వంపు దురాచార్
రూపుమాప యత్నించిన
ఓ సంస్కర్తా!

నీకు మా నమస్సులు.

నీ 'దేశ' భక్తి' గేయం
నీ 'పూర్ణమ్మ' చాలు —
హృదయాలను కదిలించి
'ప్రేమ'ను పెంపొందిస్తాయి
ఓ దీపాలి! నీకు మా నివాళులు

'గిరీశం' పాత్రను సృష్టించి
ఆంధ్ర లోకాన్ని - ఆనంద డోలికల్లో
ఉర్రూలూగించిన
ఓ సాహిత్య ప్రతిభామూర్తి!

నీకు మా జోహార్లు

మత భేదం, కుల తత్వం
నశింపచేయుమని చాటి,
వ్యావహారిక భాషా ప్రయోగానికి
ముందంజ వేసిన ఓ ధైర్యశాలి

నీకు మా కృతజ్ఞత

అమరజీవివైన గురువర్యా;
నీవు మాకందరకు మార్గదర్శకుడవు;
నీ అడుగుజాడలే మా ముందు బాటలు
ఓ గురజాడ! మహాకవి! మనీషి!

నీకు మా జోహార్లు
అందుకో మా శ్రద్ధాంజలి.

—డి. వసంత గంగాధర్

ప్రజాస్వామ్య రక్షణకు రచయితలంతా సడుములు బిగించాలి

బెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వ చర్యపట్ల అభ్యుదయ రచయితల సదస్సులో నిరసన

న్యూఢిల్లీ నవంబరు 25

ఈ రోజు న్యూఢిల్లీలో అభ్యుదయరచయితల సంస్థ ఆధ్వర్యాన 'భారత సాహిత్యంపై ఆక్టోబరు విప్లవం. సోషలిస్టు భావాల ప్రభావం గురించి సదస్సు జరిగింది ఈసదస్సులో పలువురు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని నులిమివేసిన కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు

ప్రజాస్వామ్య రక్షణకు రచయితలంతా పటిష్ట బూనాలని అధ్యక్షత వహించిన సంస్థాపక రచయిత ప్రొఫెసర్ విశ్వనాథ్ సత్యనారాయణ తీర్మానాన్ని అందరు తమోదించారు.

కేంద్ర ప్రభుత్వ తర్యాలను ఎదుర్కొనవి, ప్రజాస్వామ్య హక్కుల రక్షణకై పోరాడి అమరులు కోల్పోయిన వీరులకు జోహార్లు అర్పిస్తూ, ప్రస్తుతం తమ హక్కుల రక్షణకై పోరాట అగ్రభాగాన నిలిచిన సామాన్య జనులకు ఈ సమావేశం తమ అభినందనలు తెలియజేసింది.

అభ్యుదయ రచయితల సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన వార్ధ సెంటు సభ్యుడు శ్రీ హిరెన్ ముఖర్జీ మాట్లాడుతూ, పాపిలం. నయానలం నిరాశాజనక మనకుగల చిరకాల ఏ హ్యాభావాన్ని వదులుకోవాలని, వియత్నాంలో మారణహోమానికి తలవడిందని సమావేశ నిర్ధారణాన్ని పాసిజాన్ని ప్రతిఘటిస్తూ ప్రతిపాదించే భారత రచయితలపై వుందని అన్నారు. వియత్నాంలో తమ ప్రభుత్వం చేస్తున్న కిరాతకాన్ని అమెరికా ప్రజలు కూడా ప్రతిఘటిస్తున్నారని శ్రీ ముఖర్జీ అన్నారు.

మన దేశంలో బెంగాల్ ప్రభుత్వంపై కేంద్రం జరిపిన అందిపోటు, ప్రజాస్వామ్యానికి తలపెట్టిన వంచన పాదున్నవ్వంపై జరిగిన హత్యాధారాన్ని అభ్యుదయరచయితలు నిర్భయంగా వెల్లడి చేయాలని శ్రీ ముఖర్జీ అన్నారు

రచనల తీరులో మార్పు అవసరం

సోవియట్ విప్లవానంతరం బెంగాలీ రచనలలో వచ్చిన మార్పును వివరిస్తూ శ్రీ ముఖర్జీ కరడుగట్టిన బ్రిటిష్ వలసకారులు పాలనలో జరిగిన మార్పులను గూర్చి భారత ప్రజలకు తెలియకుండా గోప్యంగా ఉంచారని అన్నారు.

ప్రస్తుత యువతరం మొక్క అభివృద్ధులను అనుగుణంగా దయతలు తమ రచనలను మార్చుకోవాలని ఆయన అన్నారు.

సోవియట్ విప్లవం నేపథ్యలను అతి కఠినంగానూ, మానవీకరంగానూ, వైజ్ఞానికంగానూ, సాహితీరంగంలోనూ ప్రదర్శన చేసినవని శ్రీ నజ్రుల్ ఇస్లామ్ అన్నారు. మన సాహిత్యం, సంస్కృతి అభివృద్ధిపై అక్టోబరు విప్లవ ముద్ర వేసిందని ఆయన అన్నారు. కర్మకాండతో మూఢనమ్మకాలవల్ల మన బలహీనతలు ఆక్రమణాత్మకత్వాన్ని అది తొలగించిందని ఆయన పేర్కొన్నారు

సోవియట్ రేగాలు, వార్తలు పరస్పర తగ్గుతూతో తమ శక్తిని నిర్వీర్యం చేయడానికి హిందీ రచయిత శ్రీ సన్మథనాథ్ గుప్తా తెలియజేశారు. రచయితలు తమ రచనలను ఈ విషయంపై కేంద్రీకరించాలన్నారు.

ఫాసిస్టు ధోరణులు

దేశంలో అలముకొన్న కరువు, దోపిడీ విధానాలను వివరించే విషయంలో తమకు రాజకీయాలతో సంబంధంలేదని మానవం వహించే రచయితలు లైంగిక విషయాలపై చేతి రచనలను చేయడమే వెలువడటం లేదని శ్రీ గుప్తా అన్నారు.

మతవిరోధంవల్ల ప్రజలలో ప్రబలియున్న మూఢనమ్మకాలను అణచివేసేందుకు రచయితలు ఏమి తమ వేసుకోవలసిన అవసరం ఆయన అన్నారు.

సమకాలిక జీవనరణానికి అనుగుణంగా రచనలు చేయకుండా సాహిత్యంలో విషయం వృత్తి పోకడలను అవలంభించేవారిని శ్రీ ఎస్. పరసింగ్ హెచ్చరించారు.

శ్రీ శరత్‌బాబు ఎవెన్ గృహంలో ఈ సదస్సు అధికారం సాయంత్రం వరకూ జరిగింది. ఈ సదస్సుకు అన్యక్ష వర్గంగా శ్రీయుతులు యం.ఎస్. శివరావ్ (మరాఠీ సుప్రసిద్ధ రాష్ట్రగుప్తా హిందీ) యస్. యన్. విశ్వాస్ (సంస్కృతి) ప్రొ. హిరేన్ ముఖర్జీ (బెంగాలీ) వ్యవహరించారు.

బెంగాల్ ప్రజానీకం సమాధానంయిస్తుంది

బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'కాలాంతర్' సంపాదకీయం

గవర్నర్ ధర్మవీర తద్దనిరుద్ధంగా పి. సి. ఘోష్‌ను ముఖ్యమంత్రిగా చేశాడు రాష్ట్రవ్యాప్తమైన నమ్మే హర్తాల్ ద్వారా ప్రజలు ఈ చర్యకు తమ అసమ్మతి తెలిపారు. గవర్నరు రాష్ట్రంలో పరిపాలన చేయడానికి అనర్హుడు లేకపోతే ఆయన ముఖ్యమంత్రిగా ప్రఫుల్లఘోష్‌ను నియమించి ఉండేవాడుకాడు. చట్టాన్ని కాంగ్రెసు ప్రజాభిమానం పొందిన ముఖ్యమంత్రి అజయ ముఖర్జీ బర్తరఫ్ చేసి తాపీగా తారీకేస్తూ పినెల్టంటే ప్రఫుల్లఘోష్‌ను ముఖ్యమంత్రిగా నిర్ణయిస్తూ ప్రజాస్వామ్యానికి తరగని గీతం ఆలాపించాడు.

ముఖ్యమంత్రి అజయ ముఖర్జీ బర్తరఫ్ చేయడం అందిందో లేదో అసలీకన్నుడే ప్రఫుల్లఘోష్ ముఖ్యమంత్రిగా కనపడం తీసుకున్నాడు

నవంబరు 19 న రాష్ట్రాసమావేశం సమావేశం ఏర్పాటు చేశాడు. కానీ సభకు ఎవరికీ సభ్యులుండరో తేల్చుకొనే వరకుత్సుం జరుగలేదు ఏర్పాటుచేసిన తాను మంత్రులు కాకుండా కానీ సభ్యులు కాకుండా నిలబడడానికి దమ్ములేక, ఏ గాయం పుట్టార్లలో కొందరు డారిపోతున్నారని హడావుడిగా తెలిసినదానే ఆయన గవర్నరుదగ్గరకు వెళ్ళగెత్తుకొని విశ్వాస వెంటనే ప్రఫుల్లఘోష్‌కు ఎటంకర్డ్ మెజారిటీ ధర్మవీర ఆ కొర్కె నెరవేర్చాడు

వెనువెంటనే కాంగ్రెస్ హైకోర్టు నాయకత్వాన్ని అంగీకరించింది అలా కుదుపయిన ఒక ఏర్పాటుపూనుకొని బలపడుతున్న కాంగ్రెసు తన నిజత్వాన్ని ప్రకటించుకుంది రాజకీయ చరిత్రలో దీనికి సాటి ఏదీలేదు.

కాని రెండోవైపున ప్రజాభిప్రాయం తన అస్తిత్వాన్ని నిరూపించుకుంది. ఎక్కడికక్కడ ఆందోళనతో పూర్తిగింపుడు ఇయిదు దినాయి పశ్చిమ బెంగాల్ అంతటా సమ్మెజరిగాయి. ఎవరూ ఐక్యసంఘటన ఏమిచేయబడుతుందో అని వేచి ఉండలేదు. "144 సెక్షన్ లెక్కచేయవద్దు. ఫ్రీడమ్ పేరేడ్ గ్రౌండ్సులో సభ జరుగుతుంది" అని వీధులన్నీ మారుమోగాయి.

సాయుధ పోలీసు ఎహోరాను లెక్కచేయకుండా నేటి ఉదయం ప్రజానీకం ప్రదర్శనలు జరుపుకూ ఐక్యసంఘటనకు జేజేలు తెలిపింది.

ప్రఫుల్లఘోష్, హుమయున్ కబీర్, అనందితో ఒప్పందం పరస్పర రాజీనామా చేసుకొని ఉండవచ్చు. కాని ఈవీరులు భయోత్పాతంతో వీధులలో అడుగు పెట్టలేకపోయారు.

రాజమార్గంలో ఐక్యసంఘటనకు పట్టం

రాత్రికి రాత్రి గవర్నరు కాంగ్రెస్, రహస్యంగా వీరిద్దరి వారికి పట్టంకట్టి ఉండవచ్చు కాని పట్టుగల రాజమార్గాల్లో ప్రజానీకం తమంత తాముగా ఐక్యసంఘటనకు పట్టం కట్టింది. ప్రజాస్వామ్య బలంతో ఐక్యసంఘటన కేస్తాంబంధ.

మంత్రుల యొక్క ఆఫీసులు నేడు జనహీనంగా ఉన్నాయి తమ ఆఫీసులను విడిచిపెట్టి ఐక్యసంఘటన మంత్రులు నేడు రోడ్లపైన్న జనం మధ్య ఉన్నారు. వారి నేటి ప్రజల మంత్రులు. గవర్నరుపాలనా పట్టిన మంత్రులు. ఆఫీసులలోని ఉద్యోగులు, ముఖ్యమంత్రిగా నియమితుడైనవారు వారే మెచ్చుకోవాలి

జనసభకు జనం ఎవరికి కంటే, అనేది నిర్ణయించేటప్పుడు జనసభకు లేకుండా పోయింది దాని హక్కులనుగవర్నరే తీసేసుకున్నాడు. ఆయనేగవర్నరు. ఆయనేసభ ఎతి, ఆయనలోనికి అయనే జనసభ అంటే రాష్ట్రానికి స్వయంహారిగా ఆయనే నమ్మబడ్డ చదువుకున్న బాధ్యతలను కాపాడుతున్న ఎవరికైనా కాంగ్రెస్ కేంద్ర మంత్రివర్గం గవర్నరుకు ఈ అధికారాలను ధారాదత్తం చేసింది

ఐక్యసంఘటన మంత్రి వర్గంయొక్క నిర్ణయాలను సుప్రీంకోర్టుకు ఎంపీ చిక్కులు కూడా కేంద్రానికులేవు

పట్టు అనేదానికి మరో కొత్త అర్థం వ్యవస్థాపనకు రాజ్యాంగ తద్దనుగుణంగా డాక్టర్ అంబేద్కర్ బాబ్బాలను వాడుకుని పెట్టాడు.

పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనకు సమర్థవంతమైన నెపాలు సమాధానాలు ఇచ్చి ఏ మైనాం పెట్టుకొని చేసుకున్నారు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నోటి మూసుకొని నిగ్గుతనాన్ని కాపాడుకోవచ్చు కాని ఇంపిరాంది నోరు మూసుకుంటే ఎవరికీ కాంగ్రెసు ప్రతిష్ఠ ఎంతవరకు దిగజారిందో కాంగ్రెస్ వారెల్లరూ అర్థం చేసుకోవలసిన సమయమన్నది.

కాంగ్రెస్ లోని స్వార్థపర వర్గాలు హుమయూన్ కబీరును ప్రఫుల్లఘోష్‌ను కిలుపుల్లా

నడవలు చేయకుండా సాహిత్యంలో విషయం వృత్తి పోకడలను అవలంభించేవారిని శ్రీ ఎస్. పరసింగ్ హెచ్చరించారు.

శ్రీ శరత్‌బాబు ఎవెన్ గృహంలో ఈ సదస్సు అధికారం సాయంత్రం వరకూ జరిగింది. ఈ సదస్సుకు అన్యక్ష వర్గంగా శ్రీయుతులు యం.ఎస్. శివరావ్ (మరాఠీ సుప్రసిద్ధ రాష్ట్రగుప్తా హిందీ) యస్. యన్. విశ్వాస్ (సంస్కృతి) ప్రొ. హిరేన్ ముఖర్జీ (బెంగాలీ) వ్యవహరించారు.

ప్రాగటూరు దోపిడీలో ఇన్‌స్పెక్టరు పాత్ర

ఇంతవరకూ దోషులను శిక్షించని ఉదంతం

కర్నూలు నవంబరు 28

ఇప్పటికి సుమారు 20 మైళ్ళ దూరములో వున్న మహబూబ్ నగర్ జిల్లా అలంపూరు తాలూకా ప్రాగటూరు గ్రామములో 30-8-68 తేదీ రాత్రి సుమారు 12 గంటలప్పుడు ఒక దారుణమైన దోపిడీ ఇల్లూరు శేషయ్య అనే ఒక ప్రముఖ వ్యాపారి ఇంట్లో జరిగింది. సుమారు 50 వేల రూపాయల విలువగల బంగారు నగలు, దాదాపు ఒక మణుగు తూకముగల వెండి సామాను, ప్రోనోట్లు, కొంత నగదు దోచుకొని పోయినారు. ఈ దోపిడీ వెనుక అలంపూరు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామచంద్రరావు. ఇతడు స్నేహితుడైన ప్రాగటూరు గ్రామం వి. క్రిష్ణారెడ్డిగారు పుట్టుల విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఏర్పడిన మొత్తము గ్రామాన్నే దోపిడీ చేయించుటకు పాను వేసినట్లున్నది. ఇటీవల పరిపాలనవల్లనవరు ప్రాగటూరికి లారీలు, బస్సులు పోవడానికి రస్తాలు సరిగా లేనందున మొత్తము గ్రామము దోపిడీ విరమించుకొని పరిశీర్షమము సదరు శేషయ్య ఇల్లు మాత్రము దోపిడీ చేయించినట్లు రహస్యాలు బయటపడుతున్నవి. 30-8-67 తేదీ రాత్రి సుమారు 12 గంటలప్పుడు చుట్టుపట్ల ఇండ్లన్నిటికి దిబ్బలు వేసి ముగ్గురు మనుషులు అంగడి సరకులు తీసి శేషయ్య ఇంట్లోకి దూరి ఇంటిలో నిద్రపోతున్న వారి కండ్లకు గుడ్డలు కట్టి, శేషయ్యను కొట్టి తక్కినవాళ్ళను తంపుతామని బెదిరించి నోళ్ళలో బట్టలు కూరి అందరివీ స్థందాలకు గుడ్డలతో కట్టి ఏవి ఇవుపెట్టకు తీసి అందుల

నల్లగొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

జిల్లా రైతుసంఘం డిమాండ్

నల్గొండ, నవంబరు 25

నల్గొండ జిల్లాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దు చేయాలని కోరింది. బంజరు సాగుదార్లపై జరుగుతున్న పోలీసు దాడులను నిరసించింది.

నవంబరు 17 వ తేదీన నల్లగొండజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ పల్లా వెంకటరెడ్డి అధ్యక్షతన నల్లగొండ కార్యాలయంలో జరిగింది. శ్రీయుతులు కె. రాంతంధారెడ్డి, ఏ. రాంకోటేశ్వరరావు, జి. పిచ్చిరెడ్డి, రామచంద్రరావు, ఏ. లక్ష్మారెడ్డి, ఏ. వెంకటరెడ్డి, యమ్. రాంరెడ్డి, మల్లారెడ్డి మొదలగు కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అమరేందర్, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ధర్మాభిక్షం, శ్రీ ఏ. నర్సింహారావు పాల్గొన్నారు.

నవంబరు 16 వ తేదీ తెల్లవారు జామున విజయవాడలో మార్క్సిస్టు గూండా బందరాములు నాయకత్వాన తంగిడిన కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ హుసేన్‌పై తోటిదుల్పించుటతో సమావేశం ప్రారంభమైంది.

శ్రీ హుసేన్ మరణానికి సంతాపసూచకంగా ఒక నిముషంపాటు పనులాపి లేచి మౌనం పాటించి తమ విచారాన్ని ప్రకటించారు. మార్క్సిస్టు గుండాలు జరిపిన ఈ దారుణ హత్యను ఖండిస్తూ సమావేశంలో తీర్మానం ఆమోదించబడింది.

"విజయవాడలో మార్క్సిస్టు గుండా కమ్యూనిస్టు కార్యకర్తలపై, రోడ్డు వర్కుల పొగిలేటపుడు ఇది మొదటి హత్యాయం కాదు. గతంలో పైలం ఇదే బందారాములు నాయకత్వాన వేములకోటయ్య గారిని కాల్చి చంపిన విషయం అందరూ ఎరిగినదే. విజయవాడ పట్టణంలో మార్క్సిస్టుపార్టీకి పట్టుగడుగు లేనందున పోతున్నవని చెప్పటకు ఈ దాడి జరిపిన తీరును పరిశీలిస్తే ప్రతి వారూ అంగీకరిస్తారు. ప్రజలపై విశ్వాసంగల ఏ పార్టీ కూడా పట్టి గూండాలవలె ఈ విధంగా రాక్షసత్వ, కత్తులతో, గొడ్డండతో, ఇనుప చువ్వలతో దాడిచేసి హంతకులవలె వ్యవహరించదు. పైగా తాము ఏవిధమైన కమ్యూనిస్టులుగా చెప్పుకునే మార్క్సిస్టుపార్టీ ఆట్టిదుర్మార్గపు ఒడిగట్టడం నిస్సందేహమైన విషయం" అంటూ శ్రీవరిగా అంతిమంగా.

తొలుత జిల్లా సంఘ కార్యదర్శి అఖిల భారత కిసాన్ కౌన్సిల్ సమావేశ నిర్ణయాలను వివరించారు. గత 6 సంవత్సరాలుగా అఖిలభారత కిసాన్ కౌన్సిల్ సమావేశాలు ఏవిధంగా అధ్యక్షత, కార్యదర్శుల శ్రీ వి. కె. గోపాలన్, లాయర్ అయ్యర్ ఏ విధంగా వియోగంతో వ్యవహరించినదీ వివరించారు. 43 మంది కౌన్సిల్ సభ్యులు ఏ పరిస్థితులలో రిక్షిలో సమావేశ మవుతవలసి వచ్చినది యా పత్రి రిపోర్టు ఇచ్చారు. అఖిల భారత కిసాన్ సభను పటిష్టం చేయుటకు రిక్షిలో సమావేశంలో గైకొన్న కర్తవ్యాలన్నింటి అనుసరిస్తూ జిల్లా కమిటీ ఒక తీర్మానం ద్వారా ఇవ్వబడింది.

జిల్లా ప్రతినిధుల 'రైతుప్రతినిధుల' సమావేశం

